ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
గురువారం | 25 సెప్టెంబరు, 2025 | పేజీలు :08

## ఇందిరమ్మ ఇళ్ల పనులు వేగిరపర్చాలి



**ప్రజాపక్షం/నిర్మల్ :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలనీ స్థానిక సంస్థల అదనపు కలెక్టర ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సమీక్షా సంబంధిత అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా ఇప్పటి వరకు మంజూరైన ఇండ్లు, మార్కౌట్, బేస్‌మెంట్ తదితర అంశాలను సమీక్షించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, నెల 30లోపు అనుమతులు పొందిన ఇందిరమ్మ ఇండ్లకు మార్కౌట్ ప్రక్రియ పూర్తిచేసి, వెంటనే నిర్మాణంపై పర్యవేక్షణ చేయాలని, ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులు సరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఇళ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని అలాగే ప్రతి దశకు సంబంధించిన ఫోటోలను నిబంధనల ప్రకారం సంబంధిత వెబ్ సైట్‌లో సమాయానికి అప్‌లోడ్ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ రాజేశ్వర్, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాతను దర్శించుకున్న మంత్రి అడ్లూరి

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని పలు గ్రామాలలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్దల మధ్య అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.మండల కేంద్రంలో నవదుర్గ సేవాసమితి ఆధ్వర్యంలో శ్రీ కళ్యాణ రామ చంద్ర స్వామి ఆలయంలో కొలువైన దుర్గామాత అమ్మవారిని బుధవారం రాష్ట్ర ఎస్టీ ,ఎస్సీ ,మైనార్టీ ,వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుర్గామాత అమ్మవారి కృపాకటాక్షాలతో ,ఆ తల్లి చల్లని దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ,శాంతి సామరస్యంతో ,అష్టైశ్వర్యాలతో పాడిపంటలతో పిల్లాపాపలతో నిండు నూరేళ్లు కలకాలం వర్ధిల్లాలని ఆ అమ్మవారి దీవెనలు ప్రజలందరిపై నిత్యం ఉండాలని వేడుకున్నట్లు మంత్రి తెలిపారు .అనంతరం దుర్గామాత అమ్మవారు అన్నపూర్ణాదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు . వేద పండితులు తిరుణహరి సత్యనారాయణ ఆచార్యుల చే పూజ కార్యక్రమం అనంతరం నవదుర్గ సేవ సమితి సభ్యులు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను శాలువాతో సన్మానించి అమ్మవారి తీర్థ ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్ , వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు ,నవదుర్గ సేవాసమితి సభ్యులు ,భవాని దీక్ష పరులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# పేదవారి ఆత్మగౌరవ ప్రతీక ఇందిరమ్మ ఇల్లు



**ప్రజాపక్షం/కోనరావుపేట:** పేదవారి ఆత్మగౌరవ ప్రతీక ఇందిరమ్మ ఇల్లు అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో మండల పరిధిలో 18లక్షల 31వేల విలువైన 52 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ముఖ్య అతిథిగా హాజరై లబ్దిదారులకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు. అనంతరం నిమ్మపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారు సుంకె మాధవి ఇందిరమ్మ ఇల్లు స్లాబ్ ను విప్ పరిశీలించారు. తమ ఇందిరమ్మ ఇల్లు స్లాబ్‌పడుతున్న సందర్భంగా ఆనంద భాష్పాలతో లబ్దిదారు సుంకె మాధవి కన్నీరు పెట్టుకున్నారు. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమం ధ్యేయంగా ముందుకు పోతుందని అన్నారు. నిమ్మపల్లిలో 52ఇందిరమ్మ ఇండు మంజూరు చేయడం జరిగిందని, ఇప్పటికే నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. గ్రామాల్లో ఆనాడు కాంగ్రెస్ ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లే తప్ప గత పది సంవత్సరాలలో గత ప్రభుత్వం ఒక్క డబుల్ బెడ్ రూం ఇండ్లు కూడా కట్టించలేదని విమర్శించారు. రాష్ట్రంలోని ఇందిరమ్మ ఇల్లులేని ఊరు చూపిస్తే మేము ఓట్లు అడగం, డబుల్ బెడ్ రూం ఇల్లు లేని ఊరు మేము చూపిస్తాం, మీరు ఓట్లు అడగకుండా ఉండాలని సవాల్ విసిరారు. ఎన్నికల సమయంలో మేం చేసిన సవాల్‌ను స్వీకరించలేదని పేర్కొన్నారు. ఆనాడు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాటలను నెరవేరుస్తూ ముందుకు పోతున్నామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇల్లు కట్టుకున్న వారు సంతోషంగా తాము పదిలంగా అల్లుకున్న ఇందిరమ్మ ఇల్లు అని ఆనందంతో అంటున్నారని విప్ పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, ఆనాడు చేసినట్లుగా నేడు గృహ ప్రవేశ సమయంలో నూతన వస్త్రాలు పెట్టడం జరిగిందని గుర్తు చేశారు. 9ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్‌మోహన్ రెడ్డి, మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, చేపూరి గంగాధర్, గ్రామ శాఖ అధ్యక్షుడు పెంతల శ్రీనివాస్, ఏఎంసి డైరెక్టర్లు అజీం, బాసెట్టి నాగరాజు, నాయిని ప్రభాకర్ రెడ్డి, నాగభూషణం, నాయకులు బొర్ర రవీందర్, సదానందం, దర్ర రవి, మానుక సత్యం, అవదూత శ్రీధర్, మల్యాల మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

### జర్నలిస్టులకు నోటీసుల జారీపై

# కలెక్టర్‌తో చర్చ

### నోటీసులకు వివరణ ఇవ్వాల్సిన అవసరం లేదన్న జిల్లా కలెక్టర్

**ప్రజాపక్షం/పెద్దపలి:** జిల్లాలోని సుల్తానాబాద్, గోదావరిఖని, పాలకుర్తి, అంతర్గాం, ముత్తారం తదితర ప్రాంతాల్లో పనిచేస్తున్న వివిధ పత్రికల జర్నలిస్టులు వివిధ అంశాలపై రాసిన కథనాలపై గత నెల రోజులుగా జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి జారీ చేస్తున్న నోటీసులపై టియుడబ్లుజె జిల్లా శాఖ తీవ్రంగా పరిగణించింది. ఈ విషయమై బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ను రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షులు మల్లవరపుల వంశీ విద్యానంద్, జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ దాసు అశోక్, జిల్లా సహాయ కార్యదర్శి ఎండి గౌస్ బాషా, ఎథిక్స్ కమిటీ జిల్లా కన్వీనర్ పోతరాజు సమ్మయ్య, తదితరులు కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో పనిచేస్తున్న పలువురు జర్నలిస్టులకు వివిధ అంశాలపై రాసిన వార్తలపై డిపిఆర్ఓ ద్వారా నోటీసులు జారీ చేయడాన్ని దృష్టికి తీసుకువెళ్లారు. జర్నలిస్టులకు డిపిఆర్ఓ ద్వారా వాళ్ళు రాసే వార్తలు, కథనాలపై నోటీసులు జారీ చేసే విధానం గతంలో ఎన్నడు లేదని, కానీ ప్రస్తుతం జారీ చేస్తున్న నోటీసుల వల్ల జర్నలిస్టుల మనోభావాలు దెబ్బతింటున్నాయని కలెక్టర్ దృష్టికి టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ప్రతినిధులు తీసుకువెళ్లారు. దీనిపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. సమాచార లోపం వల్ల నోటీసులు పంపడం జరిగిందని, నోటీసులపై జర్నలిస్టులు ఎవరు వివరణ ఇవ్వాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. దసరా పండుగ తర్వాత జర్నలిస్టులతో సమావేశాన్ని నిర్వహించాలని కోరగా అందుకు జిల్లా కలెక్టర్ సానుకూలత వ్యక్తం చేశారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ వేడుకలు



**ప్రజాపక్షం/గంగాధరః** ప్రభుత్వ జూనియర్ కళాశాల గంగాధరలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ పివో ఎల్.సురేష్ కేక్ కట్ చేసి ప్రారంభించారు. ముఖ్య అతిధిగా ఎల్ఐసి మేనేజర్ ఇమ్మానియేల్ గంగాధర, కళాశాల ప్రిన్సిపాల్ ఎ.సత్యనారాంజనేయలు హాజరై మాట్లాడుతూ జాతీయ సేవా పథకం గొప్ప ఉన్నత ఆశయంతో విధ్యార్థులకు అందించబడిన మహోత్తర సేవా పథకం అని కొనియాడారు. విధ్యార్థులకు చదువుతో పాటు సామాజిక అంశాల పట్ల అవగాహన ఉండాలని, సేవా దృక్పధాన్ని అలవర్చుకోవాలని సమాజాన్ని మేల్కొల్పాలని తద్వారా దేశ భవిష్యత్తుకు పునాది వేయబడాలంటే నేషనల్ సర్వీస్ స్కీములో ప్రతి విధ్యార్థిని, విధ్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొనాలని తెలిపారు. అనంతరం బతుకమ్మ సంబరాలను కళాశాలలో ప్రారంభించారు. అధ్యాపకురాళ్లు, విధ్యార్థినిలు ఆడిపాడారు.

## మున్సిపల్ కమిషనర్‌పై దాడి శోచనీయం



**ప్రజాపక్షం/జమ్మికుంటః**మహబూబ్‌నగర్ మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్‌రెడ్డిపై మాజీ ప్రజాప్రతినిధి బూతులు తిడుతూ దాడి చేయడం శోచనీయమని, అటువంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ అసోసియేషన పక్షాన డిమాండ్ చేశారు. బుధవారం దాడికి నిరసనగా నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధికి అహర్నిషలు కష్టపడే ఒక అధికారిపై బూతులతో దాడి చేయడం సరైన పద్ధతి కాదన్నారు. అధికారితో ఎలా ప్రవర్తించాలో తెలియని వ్యక్తులపై తక్షణమే ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించి మున్సిపల్ అధికారులు, సిబ్బందిపై దాడులు పునరావృతం కాకుండా చూడాలన్నారు. మహబూబ్‌నగర్ కమిషనర్‌పై దాడి చేసిన వ్యక్తిపై నాన్ బెయిలబుల్ కింద అరెస్టు చేయాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ మేనేజర్ జి.రాజిరెడ్డి, ఏఈ వికాస్, జేఏవో రాజశేఖర్ రెడ్డి, టిపిబివో దీపిక, సీనియర్ అసిస్టెంట్లు భాస్కర్, వాణి, సానిటరీ ఇన్స్‌పెక్టర్ మహేష్, వార్డు ఆఫీసర్లు, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## మైనర్లకు వాహనాలు ఇవ్వద్దు

**ప్రజాపక్షం/శంకరపట్నం:** తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇచ్చి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని కేశవపట్నం ఎస్ఐ శేకర్‌రెడ్డి తల్లిదండ్రులకు సూచించారు.పండుగా వేళలో పాఠశాలల నుండి సెలవులకి ఇళ్ళలోకి వచ్చిన పిల్లలకువాహనాలు ఇవ్వడం ద్వారా ప్రమాదాలు జరిగితే వారు ప్రమాదాల బారిన పడి కొన్ని సందర్భల్లో ప్రాణాలు కోల్పోయే పరిస్థితి నెలకొంటుందన్నారు. తల్లిదండ్రులు పిల్లల విషయంలో తగిన జాగ్రతలు తీసుకోవాలని సూచించారు.

## బతుకమ్మ చీరెలను మహిళలందరికీ దసరా కానుకగా ఇవ్వాలి




**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీః** దసరా పండుగ సంధర్భంగా బతుకమ్మ కానుకగా మహిళలకు ఇస్తున్న చీరలను తెలంగాణలోని మహిళలందరికీ ఇచ్చి గౌరవించాలని ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గూడెం లక్ష్మి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) కరీంనగర్ నగర కార్యవర్గ సమావేశం నగర అధ్యక్షురాలు కొట్టె అంజలి అధ్యక్షతన జరిగింది. ఈ సంధర్భంగా గూడెం లక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేవలం గ్రూపు సంఘాలలోని మహిళా సభ్యులకు మాత్రమే చీరలను పంపిణీ చేస్తున్నట్లుగా ప్రచారం జరుగుతోందని, ఇది ఎంత మాత్రం సరికాదన్నారు. కొంత మంది మహిళలకు మాత్రమే ఇచ్చి మరికొంత మందికి ఇవ్వకపోవడం అవమానించడమే అవుతుందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా తన తప్పిదాన్ని గుర్తించి రాష్ట్రంలోని మహిళలందరికీ దసరా కానుకగా చీరెలను పంపిణీ చేయాలని ఆమె కోరారు. రాష్ట్రంలోని మహిళలందరూ ప్రభుత్వానికి ఓట్లు వేస్తేనే అధికారంలోకి వచ్చారని గుర్తుంచుకోవాలన్నారు. కొంతమంది మహిళలు ఇస్తే ప్రభుత్వానికి లాభం కంటే వచ్చే నష్టమే ఎక్కువ జరుగుతుందని పాలకులు గుర్తించాలన్నారు. దసరా కానుకగా ఇచ్చే చీరలు ప్రతి మహిళకు ఇవ్వాలని, లేని పక్షంలో మహిళల ప్రజాగ్రహానికి కాంగ్రెస్ ప్రభుత్వం గురికాక తప్పదని ఆమె హెచ్చరించారు. సమావేశంలో నగర ప్రధాన కార్యదర్శి బీర్ల పద్మ, సహాయ కార్యదర్శులు ఎలిశెట్టి భారతక్క, ఉప్పల శ్రీగుణ, ఉపాధ్యక్షులు గుమ్మడి సుజాత, బీర్ల రజిత తదితరులున్నారు.

## సెలవుల్లో పాఠశాలలు నడిపిస్తే అనుమతులు రద్దు చేయాలి



**ప్రజాపక్షం / హుజురాబాద్ :** కరీంనగర్ జల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్పెషల్ క్లాసుల పేరుతో ప్రయివేట్ పాఠశాలలు నడపడానికి ప్రయత్నిస్తున్న ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము యాదవ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రయివేట్ పాఠశాలలు ప్రభుత్వం ప్రకటించిన దసరా సెలవులలో కూడా స్పెషల్ క్లాస్ పేరుతో పాఠశాలలు నడపడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. అలాంటి పాఠశాలలపై ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ సందర్భంగా ప్రభుత్వం సెలవులు ప్రకటిస్తే ప్రయివేట్ పాఠశాలలు మాత్రం మాకేం సంబంధం లేదు అన్నట్లుగా పాఠశాలలు నడిపి విద్యార్థులను మానసికంగా వేదనకు గురి చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. సెలవులలో పాఠశాలలు నడుపుతున్న పాఠశాలల అనుమతి రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ మండల కౌన్సిల్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

## ప్రభుత్వ దవాఖాన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/జమ్మికుంటః** హుజురాబాద్ ప్రభుత్వ దవాఖానలో సూపర్‌వైజర్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్, ఇతరత్రా పనులు చేయడానికి ప్రభుత్వం వద్ద కాంట్రాక్ట్ తీసుకున్న కాంట్రాక్టర్ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అర్హతలేని వ్యక్తులను వేల రూపాయలు వసూలు చేసి ఉద్యోగంటో పెట్టుకోవడం జరిగిందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్‌రావు ఆరోపించారు. దాంతో హాస్పిటల్‌కు వచ్చే రోగులను సరిగ్గా పట్టించుకోకపోవడమే కాకుండా వారిని భయ భ్రాంతులకు గురిచేస్తూ ఇక్కడ సరైన చికిత్స జరగదని, ప్రవేట్ హాస్పిటల్స్‌కు వెళ్లాలంటూ వరంగల్, హన్మకొండ, కరీంనగర్, జమ్మికుంట లాంటి ప్రాంతాలకు పంపించి పేద ప్రజలను ఘోరంగామోసం చేశారని సంపత్‌రావు మండిపడ్డారు. ప్రైవేట్ హాస్పిటల్స్‌తో కుమ్మక్కై లక్షల రూపాయలు కమిషన్ తీసుకుని రోగులకు తీవ్ర నష్టం చేసిన కాంట్రాక్ట్ ఉద్యోగులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు వెళ్లడంతో కలెక్టర్ దీనిపై విచారణ జరిపి అక్రమాలు జరిగాయని నిర్ధారణ కావదంతో సుమారు 20 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించి చేతులు దులుపుకున్నారని సంపత్‌రావు పేర్కొన్నారు. కానీ ఎలాంటి అర్హత లేకున్నా వేల రూపాయలు తీసుకుని ఉద్యోగం ఇచ్చిన హాస్పిటల్ కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి పేద ప్రజలను నిండా ముంచడానికి కారణమైన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుని అతని కాంట్రాక్ట్ రద్దు చేయాలని సంపత్‌రావు డిమాండ్ చేశారు.

## కళాశాలలో ఘనంగా ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ వేడుకలు




**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీః** కరీంనగర్‌లోని స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎ.నిర్మల ఆద్వర్యంలో ఘనంగా 56వ ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్బంగా ప్రిన్సిపాల్ ఎ.నిర్మల మాట్లాడుతూ విధ్యార్థులు సేవాభావం పెంపొందించుకోవాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల ద్వారా విధ్యార్థుల్లో దేశభక్తి , మంచి నడవడిక, క్రమశిక్షణతో కూడిన విలువులు అలవడుతాయని అన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జి.వెంకట రాజిరెడ్డి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ఆవిర్భావం గురించి వివరించారు. ఎన్ఎస్ ప్రతిజ్ఞ చేయించి విధ్యార్థులు చదువుతో పాటు సంఘ సేవ అలవర్చుకోవాలన్నారు. ఫలితంగా నాయకత్వం లక్షణాలు పెరిగి దేశ సేవలో భాగస్వాములు కావాలన్నారు. తల్లిదండ్రులు, గురువులను గౌరవించాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని, ప్రతి విధ్యార్థి సామాజిక స్పృహ కలిగి ఉండాలన్నారు. అంటరానితనం, అస్పృశ్యత, బాల్యవివాహాలు వంటి సామాజిక రుగ్మతలను అరికట్టడానికి సమసమాజ నిర్మాణ స్థాపనకు కృషి చేయాలని కోరారు. అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విధ్యార్థులున్నారు.

## మోటార్ సైకిల్ అదుపు తప్పి ఒకరికి గాయాలు

**ప్రజాసక్షం/శంకరపట్నం:** మోటార్ సైకిల్ అదుపుతపి గాయపడ్డ సంఘటన మండలంలోని కన్నాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాలు మఖ్త గ్రామానికి చెందిన దొంతుల శ్రీనివాస్ తన స్నేహితుని పుట్టినరోజు వేడుకలకు కన్నాపూర్‌కి వెళ్లి తిరిగి వస్తుండగా మోటార్ సైకిల్ అదుపుతపి పడిపోవడంతో శ్రీనివాస్ తలకు బలమైన గాయంతో పాటు ఎడమ చేతి వేళ్ళు విరిగి రోడ్డుమీద పడిపోయాడు స్థానికులు గమనించి 108కు సమాచారం అందించడంతో సిబ్బంది ఈఎంటి గూడూరి సతీష్ రెడ్డి సంఘటన స్థలానికి చెరుకొని క్షతగాత్రులను 108 వాహనంలో తీసుకొని ప్రథమ చికిత్స అందిస్తూ కరీంనగర్ ప్రభత్వ హాసుపత్రికి తరలించారు.

## ఘంట అశోక్ సత్యనారాయణ దశదినకర్మలో వెలిచాల



**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీః** అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ విసి ఘంటా చక్రపాణి సోదరుడు ఘంటా అశోక్ సత్యనారాయణ ఇటీవల మృతి చెందగా బుధవారం సీతారాంపూర్‌లోని కెఆర్ గార్డెన్స్‌లో జరిగిన ఆయన దశదినకర్మకు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు హాజరయ్యారు. ఈ సంధర్భంగా గంట చక్రపాణి సత్యనారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఘంటా అశోక్ సత్యనారాయణ చిత్రపటం వద్ద రాజేందర్‌రావు నివాళులర్పించారు.

## అంత్యక్రియల్లో పాడె మోసిన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



**ప్రజాపక్షం/రామడుగుః** మండలంలోని గోపాల్‌రావుపే గ్రామానికి చెందిన దాసరి శేఖర్(25) వ్యక్తిగత ఇబ్బందులతో గత రెండు రోజుల క్రితం క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ శేఖర్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంత్యక్రియలో పాల్గొని పాడె మోశారు. తన పాఠశాలలో డాన్స్ మాస్టర్‌గా పనిచేశారని , చిన్నతనం నుంచి శేఖర్ తనకు మంచి ఆప్తుడని, ఇలాంటి పరిస్థితుల్లో శేఖర్‌ను చూడాల్సి వస్తుందని అనుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

## కౌమారీ అలంకరణలో దుర్గభవానీ

**ప్రజాపక్షం/కొత్తపల్లిః** కరీంనగర్ మండలం నగునూరులోని పరివార సమేత శ్రీదుర్గా భవానీ ఆలయంలో శరన్నవరాత్రులు వైభవంగా నిర్వహిస్తున్నారు. మూడవ రోజు దుర్గాభవానీ కౌమారీ అలంకరణలో నెమలి వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధానార్చకులు పవనకృష్ణ శర్మ అమ్మవారికి ప్రత్యేక హారతులిచ్చి పూజలు నిర్వహిచారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని చీరెసారె పెట్టి ఒడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. చండీ హోమం నిర్వహించి అమ్మవారికి గంగా హారతులిచ్చారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మన్ వంగల లక్ష్మణ్, ఆలయ కమిటీ బాద్యులు వేములవాడ ద్రోణాచారి, నీరుమల్ల తిరుపతి, అన్న ప్రసాద ట్రస్టు బాద్యులు రాచమల్ల ప్రసాద్, పల్లెర్ల శ్రీనివాస్, తొడుపునూరి వేణుగోపాల్, చీకటిమల్ల అశోక్ కుమార్, పడకంటి వినోద్, ఆంజనేయులు, భక్తులు పాల్గొన్నారు.

# శ్రమకు తగ్గ ఫలితమే ఈ అవార్డు

**ప్రజాపక్షం /రామగిరి :** హెల్పింగ్ హాండ్స్ సతీష్ కు శ్రమ కు తగ్గ ఫలితమే ఈ అవార్డు అని పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ అన్నారు. ఈ మేరకు ఆయనను తోటి మిత్రులు హెల్పింగ్ హాండ్ సభ్యులు బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏదైనా ఆపద వచ్చినచో నేనున్నాను అంటూ ముందుకు వచ్చే సతీష్ కు అవార్డు రావడం హర్షనీయమని పేర్కొన్నారు. ఎవరికి ఆపద వచ్చినా తాను ముందుగా స్పందించి తమ హెల్పింగ్ హాండ్స్ లో ముందుగా తాను తన వంతుగా డబ్బులు వేసిన అనంతరం ప్రతి ఒక్కరికి సమాచారం ఇచ్చి వారిచే డబ్బులు జమ చేసి ఆపదలో ఉన్నవారికి అందజేయడం ఆపద్బాంధవుడు అని పేర్కొన్నారు. సతీష్ అలాగే రానున్న రోజుల్లో మరింత సేవలు చేయాలని వారు కొనియాడారు. ఇతనికి ఎన్ని అవార్డులు వచ్చినా ఇతని కష్టానికి అవార్డులు తక్కువే అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగునూరి నరసయ్య గౌడ్, గీసగోని శ్రీనివాస్ గౌడ్, సయ్యద్ జాకీర్, డొంకెన



విజయ్ నారగోని ప్రశాంత్ గౌడ్ సయ్యద్ నజీబ్,సాన సురేష్ కురుమ కల్వల సతీష్ ( తమ్ముడు) కీర్తి పూర్ణ చందర్ ,నారగోని సరిత, ఎండి అజ్గర్, దయ్యాల రాజు, డి రమేష్, ఈరగోని సాయి, సీనియర్ జర్నలిస్టులు జబ్బర్ ఖాన్ ఆరేపల్లి శంకర్ పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** పెద్దపల్లి పట్టణంలోని మధర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం బతుకమ్మ వేడుకలను కళాశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించారు .కుల మతాలకు అతీతంగా సుమారు వేయి మంది విద్యార్థినులు, అధ్యాపాకురాళ్ళు, అద్యాపకులు పాల్గొన్నారు.తెలంగాణ పూల పండుగగా భావించే దేవతలాగా కొలచి బతుకమ్మ పండుగను ప్రతి సంవత్సరం ఘనంగా జరుపుకుంటున్నామని కళాశాల డైరెక్టర్ అడవెల్లి నవత తెలిపారు. విద్యార్థులు, విద్యార్థినులు , సిబ్బంది తెలంగాణ ప్రజలు అందరూ బాగుండాలని బతుకమ్మను ప్రార్థిస్తున్నామని తెలిపారు.బతుకమ్మ సంబరాలలో అకౌంటెంట్ ఆఫీసర్ పడాల పవన్ ,ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ,హెచ్.వో.డీ లు సదానందం, శ్రీధర్, జయంత్ రెడ్డి,సంతోష్,అనిల్, అర్షియా, శశి, పాల్గొన్నారు.

## హోరెత్తించిన ఫ్రెషర్స్ డే వేడుకలు

**ప్రజాపక్షం/ముత్తారం/మంథని :** మంథనిలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం ఫ్రెషర్ డే వేడుకలు హోరెత్తించాయి. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ఉచిత విద్యను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ కళాశాలల్లో ఈ కళాశాల నుంచి శ్రీజ ప్రథమ స్థానంలో నిలవడం హర్షణీయం అన్నారు. కళాశాలలో ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందని, అకాడమిక్ క్లాసులు మాత్రమే కాకుండా ఎప్ సెట్, నీట్, క్లాట్ మొదలెన పోటీ పరీక్షలకు సైతం విద్యార్థులను సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం,రిటైర్డ్ ప్రినిపాల్ అంబరీష్, అధ్యాపకులు ఝాన్సీ, శ్రీధర్ రావు, తిరుపతి, తిరుమల్, శశాంక్, ప్రభాకర్ పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకే స్మార్ట్ ఇండియా హకథాన్ పోటీలు

**ప్రజాపక్షం/రామగిరి :** సెంట్రల్ మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్, కేంద్ర ప్రభుత్వ ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు స్మార్ట్ ఇండియా హకథాన్ పోటీలు నిర్వహిస్తున్నారనీ జేఎన్టీయూ కళాశాల ప్రిన్సిపాల్ బి. అన్నారు. అందులో భాగంగా బుధవారం మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు అంతర్గతంగా హకథాన్ పోటీలు నిర్వహించి ఉత్తమంగా ఎంపికైన విద్యార్థులను రాష్ట్ర స్థాయి హకథాన్ కు పంపిస్తారు. దీనికి సంబందించిన బ్రోచర్ ను కళాశాల ప్రిన్స్ పాల్ బి. విష్ణువర్ధన్ ఆవిష్కరించారు. అంతర్గత హకథాన్ కార్యక్రమం సెప్టెంబర్ 25న కళాశాలలో జరుగుతుంది. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం ఉదయ్ కుమార్, కోఆర్డినేటర్ ఆజ్మీర నరహరి, పరిపాలనాధికారి సుమన్ రెడ్డి, పిడి , పింగిళి కృష్ణారెడ్డి, పాల్గోన్నారు.

## స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించడానికి పెరటి కోళ్ల పెంపకం



**ప్రజాపక్షం/ముత్తారం :** కొండా లక్ష్మ ణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వ విద్యాలయం, రామగిరి ఖిల్లా కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె) వారు గ్రామాలలో పోషకాహార భద్రత, మహిళల్లో స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించడానికి పెరటి కోళ్ల పెంపకం మీద అవగాహన, శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు డిఆర్డిఎ పిడి కాళిందిని తెలిపారు.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్‌లో బుధవారం పెరటి కోళ్ల పెంపకం మీద శిక్షణ, పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాల ఉపరి ప్రణాళిక కింద చేపడుతున్న పెరిటి కోళ్ల శిక్షణ, పంపిణీని సద్వినియోగం చేసుకోవాలని, గ్రామంలోని మహిళలు ఒక ఎంటర్ప్రెస్గా తీర్చిదిద్దాలని, ఆదర్శ గ్రామంగా నిలపాలనని కోరారు. అనంతరం కెవికె ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ అమాగంటి శ్రీనివాస్ మాట్లాడారు. కెవికె గ్రామాల్లో చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ భాస్కర రావు, డాక్టర్ వినోద్ కుమార్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ మల్లీశ్వరీ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజయ్య, దొడ్డ బాలాజీ, రైతులున్నారు.

## ర్యాగ్ పిక్కర్లను ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుగా పరిగణించాలి



**ప్రజాపక్షం/పెద్దపల్లి:** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇంటింటికి చెత్త సేకరణ చేసే కార్మికులను ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుగా పరిగణించి వారికి చట్ట బద్ధమైన సౌకర్యాలు కల్పించాలని కోరుతూ రామగుండం శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ఎ గౌస్ పేర్కొన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు లో వినతి పత్రం ఇచ్చిన అనంతరం ఆయన మాట్లాడుతూ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గత ఇరవై సంవత్సరాలుగా ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ చేస్తున్న కార్మికులు ర్యాగ్ పిక్కర్లు గా విధులు నిర్వహిస్తున్నారని, దీని వల్ల వారు వేతనాలు నామ మాత్రంగా ఇవ్వడం వల్ల అవి సరిపోక ఆర్థికంగా నష్టపోతున్నారని, అదే విధంగా ఎలాంటి చట్ట బద్ధమైన సౌకర్యాలు లేకపోవడం వల్ల వారు అనేక అవస్థలు పడుతున్నారన ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తో మరియు అధికారులతో మాట్లాడి ర్యాగ్ పిక్కర్లను ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుగా పరిగణించి వేతనాలు పెంచాలని, చట్ట బద్ధమైన సౌకర్యాలు కల్పించాలని ఆయన ఎమ్మెల్యే ను కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ర్యాగ్ పిక్కర్ కార్మికులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకోవాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:** నవంబర్ 19, 2025 లోపు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి క్రింద ఉన్నత చదువుల కై అందించే ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి మండల రవీందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా ఎస్సీ విద్యార్థుల ఉన్నత చదువులకు అందించే ఆర్థిక సహాయానికి అర్హులైన వారు (ఏదైనా 4 సంవత్సరాల డిగ్రీ చదివిన/చివరి సంవత్సరం చదువుతున్న) వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని,అమెరికా,ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్, జర్మనీ జపాన్,సింగపూర్, సౌత్ కొరియా, మొదలగు దేశాలలో ఉన్నత చదువు చదివేందుకు వెళ్ళేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అభ్యర్థి పీజీ చదివేందుకు గ్రాడ్యుయేషన్ లో 60% కంటే ఎక్కువ మార్కులు వచ్చి ఉండాలని, కుటుంబ వార్షిక ఆదాయం 5 లక్షల రూపాయల లోపు ఉండాలని , టోఫెల్ జి.ఆర్.ఈ. జి మ్యాట్ లలో అర్హత కలిగి ఉండడంతో పాటు పాస్ పోర్ట్ కలిగి ఉండి విదేశీ విద్యాలయంలో ప్రవేశం పొంది ఉండాలని తెలిపారు . ఆసక్తి గల పెద్దపల్లి జిల్లాలోని ఎస్సీ అభ్యర్థులు https://telanganaepasscbbgov.in ద్వారా నవంబర్ 19 లోగా దరఖాస్తులు చేసుకోవాలని ఉప సంచాలకులు ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి మండల రవీందర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారి దర్శనం

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని భీమ్రాజు పల్లి గ్రామంలోని అభయాంజనేయ స్వామి ఆలయంలో నిర్వహిస్తున్నటువంటి శరన్నవరాత్రి ఉత్సవాలలో మూడవరోజు అన్నపూర్ణాదేవి మాత అలంకలో అమ్మవారి దర్శనం ఇచ్చారు. గంధం రంగు చీరలో అమ్మవారిని అలంకరించగా అమ్మవారికి ఇష్టమైన దద్దోజనం,పులిహోర, సాయంత్రం శనగలు బబ్బర్లు నైవేద్యం సమర్పించారు. బ్రహ్మశ్రీ తిప్పర్తి సత్యచార్యులు కరకముల చేతుల మీదుగా భవాని దీక్ష స్వాములతో అన్నపూర్ణాష్టక పారాయణం, అష్టాక్షరి మంత్ర హవనం సాయంత్రం కుంకుమార్చన పూజలు, అనంతరం అమ్మవారికి మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు కన్నుల పండగ జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్, శ్రీ దుర్గా భవాని సేవా సమితి వ్యవస్థాపకులు కుమార్, దీక్ష స్వాములు, మహేష్, స్వామి, తిరుపతి, శ్రావణ్, మహేష్, రూపేష్, సందీప్,మహిళలు భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థిని

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పెద్దపల్లి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీన ట్రినిటీ ప్రైమరీ పాఠశాలలో నిర్వహించిన పెద్దపల్లి జిల్లా స్థాయి సబ్ జూనియర్స్ బాలికల కబడ్డీ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఈనెల 25 నుంచి 28 వరకు నిజామాబాదులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థిని సలాకపురం సహస్ర ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు తగురం తిరుపతి తెలియజేశారు.

ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సయీద్ అహ్మద్ మరియు ప్రధానోపాధ్యాయులు హకీమ్ ఖాన్ విద్యార్థినిని అభినందించారు.

## ఉద్యోగ విరమణ పొందనున్న జిఎంకు ఆత్మీయ సన్మానం

**ప్రజాపక్షం/రామగిరి :** రామగుండం ఆర్జీ 3 బుధవారం జి.ఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్న కార్పోరేట్ వర్క్ షాప్స్, ఎనర్జీ మేనేజ్మెంట్ విభాగం జనరల్ మేనేజర్ ఫిట్జరాల్డ్ జేసురత్నం ని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు గార్లు, ఏరియాలోని వివిధ గనులు, విభాగాధిపతులతో కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిఎంలుమాట్లాడుతూ ఫిట్జరాల్డ్ జేసురత్నం,సింగరేణి సంస్థలో 38 సంవత్సరాల పాటు వివిధ ఏరియాలలో, వివిధ గనులు, విభాగాలలో, వివిధ హోదాలలో విధేయతతో, అంకితభావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు.

పలు సంస్కరణలు చేపట్టి ఉన్నతాధికారుల మన్ననలు పొందారన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్లు వై.వి.శేఖరబాబు, కె.యాదయ్య, ఎస్వోటు జిఎం బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్లు సి.హెచ్.వెంకటరమణ, ప్రవీణ్ వి ఫాటింగ్, విభాగాధిపతులురాజారెడ్డి, బి.సుదర్శనం, ఐలయ్య, షబ్బీరుద్దీన్, రాజేశ్వరి, మేఘన, మనోజ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జెఎన్‌టియులో ముగిసిన క్రీడా పోటీలు

**ప్రజాపక్షం/రామగిరి :** మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో గత రెండు రోజులుగా భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ మేరా యువ భారత్, రామగిరి ఫ్రండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు మండలాల బ్లాక్ స్థాయి క్రీడా పోటీలు బుధవారం ముగిశాయి. గెలుపొందిన క్రీడాకారులకు కళాశాల ప్రిన్స్పాల్ బి విష్ణువర్ధన్ ముఖ్యఅతిథిగా హజరై బహుమతులు అందజేశారు. గెలుపొందిన క్రీడాకారులను అభినందించారు. వాలీబాల్, కబడ్డీ, షటిల్ బ్యాడ్మింటన్, చెస్, 400 మీటర్ల రన్నింగ్, షాట్పుట్ పోటీల్లో మంథని జెఎన్టియు కళాశాల విద్యార్థులు అన్ని విభాగాల్లోను ఆదిపత్యం చెలాయించి బహుమతులు దక్కించుకున్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం ఉదయ్ కుమార్, మై భారత్ పెద్దపల్లి జిల్లా ఇంచార్జి మహేష్ కుమార్, పరిపాలనాధికారి సుమన్ రెడ్డి, ఫిజికల్ డైరక్టర్లు పింగిళి కృష్ణారెడ్డి, జి సునీల్ కుమార్ , జూనియర్ అసిస్టెంట్ విజయ్ పాల్ క్రీడాకారులు పాల్గోన్నారు.

## రక్తదాన శిబిరానికి విశేష స్పందన

**ప్రజాపక్షం/రామగిరి :** మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్)ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో బుధవారం నిర్వహించిన రక్తదాన శిభిరానికి విశేష స్పందన లభించింది. రక్తదాన శిభిరాన్ని ముఖ్యఅతిథిగా హజరైన ప్రిన్స్పాల్ బి విష్ణువర్ధన్ ప్రారంభించారు. స్వయంగా రక్తాన్ని దానం చేసి విద్యార్థుల్లో చైతన్యం నింపారు.

ఈ సందర్భంగా ప్రిన్స్పాల్ మాట్లాడుతూ రక్తాన్ని దానం చేయడం వల్ల మరోకరి ప్రాణం నిలబడుతుందన్నారు. సామాజిక సేవలో భాగంగా విద్యార్థులు ఇలాంటి కార్యక్రమంలో చురుకుగా పాల్గోనాలన్నారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు హజరై రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. క్యాంపులో 102 మంది విద్యార్థులు రక్తాన్ని దానం చేశారు. వీరికి ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీ సర్టిఫికెట్లు అందజేసింది. కార్యక్రమంలో వైస్ ప్రిన్స్పాల్ ఎం ఉదయ్ కుమార్,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మెన్ కావేటి రాజ గోపాల్ రెడ్డి, డిస్పెన్సరీ ఇంచార్జి బి రమేష్ ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలు, వాలంటీర్లు పాల్గోన్నారు.

# వరిధాన్యం సేకరణ సజావుగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు

### సన్నాహక సమావేశంలో కలెక్టర్ దిశానిర్దేశం




**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ప్రస్తుత సీజన్‌లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే ప్రక్రియ సజావుగా కొనసాగేలా సంబంధిత అధికారుల, కేంద్రాల నిర్వాహకులు, రైస్‌మిల్లర్లు అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ వినయ్‌కృష్ణా రెడ్డి సూచించారు. ఎక్కడ కూడా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పకడ్బంధీ చర్యలు చేపట్లాన్నారు. 202526 వానకాలం సీజన్ వరిధాన్యం సేకరణకు సంబంధించి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్‌తో కలిసి కలెక్టర్ బుధవారం సంబంధిత శాఖల అధికారులతో ఐకెపి మహిళా సంఘాల ప్రతినిధులు, రైస్‌మిల్లర్లతో సన్నాహక సమావేశం నిర్వహించి మాట్లాడారు. వచ్చేనెల అక్టోబర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులకు అందుబాటులోకి తేనున్న నేపథ్యంలో ముందస్తుగానే అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు దిశానిర్ధేశం చేశారు. రైతులను నష్టపర్చే చర్యలను ఎంతమాత్రం ఉపేక్షించబోమని, అక్రమాలకు పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని కలెక్టర్ స్పష్టమైన హెచ్చరికలు చేశారు. జిల్లాలో ఈసారి ఖరీఫ్ సీజన్‌లో లక్షా 76 వేల హెక్టార్ల విస్తీర్ణంలో వరి సాగు చేశారని, సుమారు 12.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి చేతికందుతుందని అంచనా వేశామన్నారు. నిర్ధేశిత లక్ష్యానికనుగుణంగా ధాన్యం సేకరణకు అవసరమైన గన్నీబ్యాగ్‌లను అన్ని కేంద్రాలకు సమకూరుస్తామన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని వెంటావెంట రైస్‌మిల్లులకు తలరించేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. బిల్లుల చెల్లింపులలో జాప్యానికి తావు లేకుండా ట్యాబ్ ఎంట్రీలు వేగంగా జరగాలని, నిర్ణీత కాల వ్యవధిలోపే రైతుల ఖాతాలలో బిల్లు మొత్తాలు జమయ్యేలా చొరవ చూపాలన్నారు. గత సంవత్సరం కంటే ఈసారి మరింత సాఫీగా సజీవుగా ధాన్యం సేకరణకు జిల్లా యంత్రాంగం తరపున అవసరమైన అన్ని సహాయ సహకారాలందిస్తామని అధికారులు పరస్పర సమన్వయంతో పని చేస్తూ ఏ చిన్న ఇబ్బందికి సైతం తావు లేకుండా ధాన్యం సేకరణను సజావుగా నిర్వహించాలన్నారు. సమావేశంలో సబ్‌కలెక్టర్లు వికాస్ మహాతో, అభిగ్యాన్ మాల్వియ, ట్రేనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, డీఆర్‌డీఓ సాయగౌడ్, డీఎస్‌ఓ అరవింద్‌రెడ్డి, సివిల్ సప్లయి డిఎం శ్రీకాంత్ రెడ్డి, డిసిఓ శ్రీనివాస్, జిల్లా వ్యవసాయాధికారి గోవిందు, జిల్లా మార్కెటింగ్ అధికారి గంగుబాయి, జిల్లా రవాణాశాఖాధికారి ఉమామహేశ్వర్‌రావు, రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు, సహకార సంఘాల సీఈఓలు, మహిళ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తా : ఎమ్మెల్యే ధన్‌పాల్

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** మాట రాకున్నా మనసులోని భావాలను అర్థమయ్యేలా సంకేత భాష విధానం ద్వారా వ్యక్తపర్చడం గొప్ప విషయమని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. బుధవారం అంతర్జాతీయ సంకేత భాషల దినోత్సవం సందర్భంగా డెఫ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నిజామాబాద్ ఆధ్వర్యంలో టిఎన్‌జిఓ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పాల్గొని మాట్లాడారు. వ్యక్తుల మధ్య సంభాషణకు భాష అవసరం. అలాంటి భాషను వినలేని మాట్లాడలేని బధిరులకు సమాచారాన్ని అర్థమయ్యే రీతిలో అందించేందుకు ఆవిర్భవించిందే సంకేతభాష విధానమన్నారు. బాడీ లాంగ్వేజ్, శరీర కదలికలు, కనుబొమ్మలను కదపడం, ముఖ కవళికల ద్వారా ఎదుటి వ్యక్తితో భావాలను పంచుకోవం చేసే నైపుణ్యాన్ని సంకేత భాష అందిస్తుందన్నారు. చేతివేళ్లు, చేతిసంజ్ఞల ద్వారా మనసులోని భావాలను వ్యక్తపర్చటం గొప్ప విషయమన్నారు. 2018 సెప్టెంబర్ 23న ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ మొదటి సారిగా అంతర్జాతీయ సంకేత భాషల దినోత్సవాన్ని నిర్వహించిందని, ఈ సంవత్సరం 2025 అంతర్జాతీయ సంజ్ఞా భాషల దినోత్సవం థీమ్ 'సంజ్ఞా భాష హక్కులు లేకుండా మానవ హక్కులు లేవన్నారు. మద్దతు ఇవ్వకుండా బధిరుల హక్కులను పూర్తిగా సాధించలేమని ఈ థీమ్ నొక్కి చెబుతుందన్నారు. బధిరుల సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మానానికి స్థలం కేటాయించాలని ఎమ్మెల్యేను కోరగా స్థలం నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో సీడీపీఓ సౌందర్య, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల్ల లక్ష్మీ నారాయణ, భూపతి, సభ్యులు పాల్గొన్నారు.



## డబ్బు వసూలు చేస్తు ప్రజలను మోసం చేస్తున్న వ్యక్తుల అరెస్టు

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** మోసపూరిత కంపెనీల పేరుతో ప్రజలను మోసం చేస్తు డబ్బు వసూలు చేస్తున్న ఇద్దరు వ్యక్తులను సిపిఎస్ పోలీసులు అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళితే... బుధవారం సిసిఎస్ పోలీసులు శ్రీం ఎవర్ గ్రీన్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ పేరుతో అధిక లాభాలు ఇస్తామని ప్రజలను మోసగిస్తు డిపాజిట్లు సేకరించిన మహ్మద్ మోహిన్ ఖాన్ (32), నిజామాబాద్ వాస్తవ్యులు, హష్మి కాలనీకి చెందిన వీరు ఏ1 ముద్దాయిగా, సయ్యద్ అహ్మద్ (32), మహమ్మదీయ కాలనీ, నిజామాబాద్ ఏ4 గా ఇద్దరిని సిసిఎస్ పోలీసులు అరెస్టు చేసి అండర్ సెక్షన్ 316 (2), 318 (4), 351 (2) ఆర్ / డబ్ల్యు3 (5) బిఎన్ఎస్, తెలంగాణ ప్రొటెక్షన్ ఆఫ్ డిపాజిట్స్ అండ్ ఫైనాన్సియల్ యాక్టు 1999 సెక్షన్ 5, ప్రైస్ చిప్స్ అండ్ మనీ సర్కులేషన్ స్కీం (బ్యానింగ్) యాక్టు 1978 సెక్షన్ 4, 5 కింద అరెస్టు చేయడం జరిగిందని, వీరిద్దరు 125 మంది సభ్యులకు ఐపి నోటీసులు పంపించినట్టు తెలిపారు. అంతేకాకుండా వీరు సేకరించిన డబ్బును వివిధ ఆన్‌లైన్‌ల పేరున ప్రాఫిట్‌రీహబ్.కామ్, స్కోటప్రాఫిట్.కామ్ డబ్బులు సేకరించారు. సంబంధంలేని మోవాన్ ఇన్‌ప్రాస్ట్రక్చర్ కంపెనీ పేరుతో కూడా ప్రజలను మోసం చేశారు. డబ్బులు చెల్లించిన వ్యక్తులను బహుమతి పేరుతో థాయిలాండ్, గోవాలకు పిలిచారు. వీరు మత్తు పదార్థాల వినియోగం కూడా చేసేవారని తెలిపారు.



## ట్రెక్కింగ్ క్యాంప్‌కు ఎన్‌సీసీ క్యాడెట్స్

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ఈనెల 25 నుండి అక్టోబర్ 2 వరకు తిరుపతిలో నిర్వహించే ఎన్‌సీసీ జాతీయస్థాయి ఎపి ట్రెక్కింగ్ 1 క్యాంప్‌లో నిజామాబాద్ గ్రూప్ నుండి 51 మంది ఎన్‌సీసీ క్యాడెట్స్ పాల్గొనున్నారని కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ ప్రియాజిత్ సూర్ తెలిపారు. ఎన్‌సీసీ 12 తెలంగాణ బెటాలియన్ నిజామాబాద్ నుంచి 8 ఎస్‌డి 6 జెడి క్యాడెట్స్‌తో పాటు ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ ఎం.రామస్వామి పాల్గొంటున్నారని, కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ ప్రియాజిత్ సూర్ తెలిపారు. కమాండింగ్ ఆఫీసర్ మాట్లాడుతూ ట్రెక్కింగ్, అడ్వెంచర్ వంటి జాతీయ క్యాంపులు వివిధ ప్రాంతాలలో చేయటంతో క్యాడెట్స్‌లో జాతీయత భావం పెరుగుతుంది. ప్రకృతిని, పరిస్థితులను అర్థం చేసుకుంటారు. ఆత్మస్థైర్యం పెరుగుతుందన్నారు. క్యాడెట్స్‌ను సమర్థవంతంగా తీర్చిదిద్దడంలో జెసిఓలు, ఎస్‌సిఓలు మంచి శిక్షణను అందిస్తున్నారని అభినందించారు. డాక్టర్ రామస్వామి మాట్లాడుతూ ఇటువంటి నేషనల్ క్యాంప్‌లతో ఎన్‌సీసీ విద్యార్థులకు శారీరక, మానసిక దృఢత్వం కలుగుతుంది. సామర్థ్యం పట్టుదల ఆత్మవిశ్వాసం, జట్టు స్ఫూర్తి నాయకత్వ లక్షణాలతో పాటు ప్రకృతితో మమేకమవ్వటంతో పర్యావరణ పరిరక్షణపై క్యాడెట్స్‌కు చక్కటి అవగాహన పెరుగుతుందన్నారు.

## సంస్కృతి సాంప్రదాయాన్ని ప్రతిబింబించేది బతుకమ్మ పండుగ

**ప్రజాపక్షం/ఎడపల్లి:** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాన్ని ప్రతిబింబించేలా బతుకమ్మ పండగ ఉందని, ప్రజలు ఆనందోత్సవాలతో జరుపుకుంటున్నారని, బతుకమ్మ పండగను ప్రత్యేకంగా పిహెచ్‌సి లో మహిళలందరూ కలిసి సంబురంగా నిర్వహించారని మండల వైద్యాధికారి డా.వినీత్ రెడ్డి అన్నారు. ఈ మేరకు రంగురంగు పూలతో బతుకమ్మలను పేర్చి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ఆడిపాడారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డా.వినీత్ రెడ్డి మాట్లాడారు. మహిళలకు అత్యంత ప్రీతికరమైన పండగ అంటే బతుకమ్మ అని అన్నారు. తమ మహిళా సిబ్బంది ఆస్పత్రిలో బతుకమ్మలను పేర్చి ఆడి పాడారని అన్నారు. అనంతరం స్థానిక చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేయడం జరిగిందన్నారు.

## అన్నపూర్ణ అవతారంలో దుర్గాదేవి దర్శనం

**ప్రజాపక్షం/మాక్లూర్ :** దేవి శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా మండలంలోని చిక్లీ గ్రామంలో లక్ష్మీ నర్సింహ స్వామి దేవాలయంలో దేవి నవరాత్రోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. మూడవ రోజు బుధవారం అమ్మవారు అన్నపూర్ణ దేవి అవతారంలో దర్శనమిచ్చారు. మహిళలందరూ మంగళహారతులతో అమ్మవారిని ప్రత్యేకంగా పూజా కార్యక్రమాలతో అమ్మవారికి అబిషేకాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సంజీవ్ దిమెరి సాయిలు, నాగేష్, సతీష్, రాజు, శేఖర్, నడ్పి రాజన్న, అమ్మ వారి భక్తులు, మహిళలు, చిన్నారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జననేత జన్మదినం న్యాయవాది అన్నదానం

**ప్రజాపక్షం/ఆర్మూర్ :** కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మండలంలోని చేపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది సింధూకర్ చరణ్‌కుమార్ మోస్రా మండలంలోన ఇచింతకుంట గ్రామ అనాథ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. వినయ్‌రెడ్డి నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని వృద్ధులు భగవంతుడిని ప్రార్థించారు. న్యాయవాది చరణ్‌కుమార్ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవకు అంకితమైన గొప్ప రాజకీయ నాయకడుఉ వినయ్‌రెడ్డి అన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నాడని నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఆయన కొండంతగా అండగా ఉంటున్నాడన్నారు.

## జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన నిజామాబాద్ మెడికో విద్యార్థులు



**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాల చివరి సంవత్సరం ఎంబిబిఎస్ చదువుతున్న విద్యార్థులు బోయిండల శ్రీసూర్య, శశాంత్ కుమార్‌లు జాతీయ స్తాయిలో ప్రతిభ చాటారని జిజిహెచ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రావు అన్నారు. బుధవారం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ కార్యాలయంలో జాతీయ స్తాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్తులకు జిజిహెచ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రావు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 20న సూరత్‌లో నిర్వహించిన మిడ్ డెర్మకాన్ 2025లో జరిగిన ఐఏడివిఎల్ యుజి డెర్మటాలజీ క్విజ్‌లో వీరు రెండవ స్తానం సాధించారన్నారు. ఈ క్విజ్‌కి సంబంధించిన ప్రిలిమినరీ పరీక్షలు ఆగష్టు నెలలో ఆన్‌లైన్‌లో నిర్వహించగా దేశవ్యాప్తంగా వందకిపైగా బృందాలు పాల్గొనగా వారిలో ఐదు బృందాలు మాత్రమే జాతీయ ఫైనల్స్‌కి ఎంపికయ్యాయని అందులో నిజామాబాద్ మెడికల్ కాలేజీ విద్యార్థులు మెరుగైన ప్రదర్శన కనబరిచి రెండో స్తానం దక్కించుకున్నందుకు వీరిని ప్రశంసా పత్రంతో అభినందించారు.

## పబ్లిక్ ప్రాసిక్యూటర్ దయాకర్‌గౌడ్‌ను సన్మానించిన న్యాయవాదులు

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** జిల్లా ఎస్సీ, ఎస్టీ కోర్టు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఇటీవల నియమితులై బాధ్యత చేపట్టిన ఆర్.దయాకర్‌గౌడ్‌ను న్యాయవాది పరిషత్ ఆధ్వర్యంలో శాలువలు కప్పి పూలమొక్కలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా న్యాయవాది పరిషత్ జిల్లా అధ్యక్షులు మల్లెపూల జగన్మోహన్‌గౌడ్ మాట్లాడుతూ సామాన్య ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పరిషత్ న్యాయవాదులు, పడిగెల వెంకటేశ్వర్, ఎన్‌ఎస్ చౌదరి వెంకటేష్, నారాయణ పాల్గొన్నారు.

# దేశ ప్రజలపై లక్షల కోట్ల భారం వేసిందే బీజేపీ ప్రభుత్వం : ఎమ్మెల్యే వేముల





**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** ముందెన్నడు లేని జీఎస్‌టీని అమలులోకి తీసుకొచ్చి దేశ ప్రజలపై లక్షల కోట్ల భారం వేసిందే బీజేపీ ప్రభుత్వం మోడీయేనని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. 9 ఏళ్లలో జీఎస్టీ పేరు మీద దేశ ప్రజ నుండి బలవంతంగా 100 లక్షల కోట్లు దోచి ఇప్పుడు కొంతమేర జీఎస్టీని తగ్గించి ప్రజలకు మోడీ దసరా కానుక ఇచ్చారు అంటూ బీజేపీ మొసలి కన్నీరు కాస్తుంది. బీజేపీ అరవింద్ నిన్న మాట్లాడుతూ తెలంగాణలోని ప్రతి వ్యక్తికి నెలకు 5000 మిగిల్చామంటున్నాడంటే గడిచిన తొమ్మిది సంవత్సరాలుగా జీఎస్టీ పేరు మీద ధరలు పెంచి తెలంగాణలోని ప్రతి వ్యక్తి నుండి నెలకు 5000 చొప్పున మొత్తం 540000 ఇదివరకే బీజేపీ, కేంద్ర ప్రభుత్వం దోచుకుందని ఒప్పుకున్నట్లే కదా అని ప్రశ్నించారు. దీనికి బీజేపీ ఎంపీ అరవింద్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ ఇంకో ఎంపీ రఘునందన్ మాట్లాడుతూ ఇప్పుడు జీఎస్టీ తగ్గించటం ద్వారా ప్రతి కుటుంబానికి నెలకు 15000 మిగిల్చామంటున్నాడంటే గడిచిన 9 ఏళ్లుగా ప్రతి కుటుంబం నుండి నెలకు 15 వూల చొప్పున మీరు దోచుకున్నట్లేనా అని ప్రశ్నించారు. అసలు ఎంపీలు దిమాక్ ఉండి మాట్లాడుతున్నారా ? మి మ్మల్ని జీఎస్టీ పెట్టుమని అడిగిన వారు ఎవరు ? 2017 నుండి కొత్తగా జీఎస్టీ పెట్టి పప్పు, ఉప్పు, సబ్బునూనె, షర్ట్, పాయింట్, టివి, సైకిల్ మోటారు, కారు ఇలా అన్ని రకాల వస్తువుల ధరలు పెంచి ప్రజలను పీడించింది మీ బీజేపీ ప్రభుత్వం కదా ? ఇంకా ఎన్ని రోజులు ఇవే మాయమాటలతో ప్రజలను మోసం చేస్తారు. ప్రజలను ఏవిధంగా దోఉచుకుంటూ మోసం చేశారో ప్రజలు అన్ని గమనిస్తున్నారన్నారు. సమయం సందర్భం వచ్చినప్పుడు మీకు ఇదే ప్రజలు ఓట్ల కోతలు పెట్టడం ఖాయమన్నారు.

# జుక్కల్ మండలంలో పర్యటించిన శాస్త్రవేత్తలు

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** జుక్కల్ నియోజకవర్గంలో సోయా విత్తనాల సాగుతో పాటు పప్పు దినుసులు అధికంగా సాగు చేస్తారు. దీనిని దృష్టిలో పెట్టుకుని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు నియోజకవర్గంలో సోయా విత్తనాల ప్రాసెసింగ్ యూనిట్, పప్పు ద ఇనుసుల ప్రాసెసింగ్ యూనిట్‌లను ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో గట్టి ప్రయత్నాలు చేశారు. ఆయన కృషి మేరకు జుక్కల్‌లోని మద్నూర్, జుక్కల్ మండలాల్లో సోయా విత్తన ప్రాసెసింగ్ యూనిట్‌తో పాటు పప్పు దినుసుల ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు పరిస్థితులను గమనించేందుకు ఇక్రిశాట్ నుండి శాస్త్రవేత్తల బృందంతోపాటు జిల్లాకు చెందిన డీఆర్‌డీఏ అధికారుల బృందం జుక్కల్, మద్నూర్ మండలాల్లో పర్యటించారు. పిట్లం ఏఎంసీ చైర్మెన్ మనోజ్‌కుమార్ ఆధ్వర్యంలో శాస్త్రవేత్తలు జుక్కల్, మదోనూర్ మండలాల్లోని పలు గోదాంలను పరిశీలించి ప్రతీయేడు రైతులు సోయా పంటతో పాటు పప్పు ద ఇనుసులు పండించిన తర్వాత వాటిని విక్రయించేందుకు నానా రకాల ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నియోజకవర్గంలో ఎమ్మెల్యే కృషితో ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేస్తే ఇబ్బందులు దూరమవడంతో పాటు స్థానికులకు ఉపాధి, మార్కెటింగ్ సౌకర్యం అన్ని రకాల ఇబ్బందులు దూరమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు సీనియర్ ఆఫీసర్ తమిర్‌సెల్వి, అసిస్టెంట్ మేనేజర్ మిస్ ప్రియాంక, రీసెర్చ్ అసోసియేషన్ బృందంతో



పాటు మద్నూర్ ఏఎంసీ వైస్ చైర్మెన్ పరమేష్ తదితరులు ఉన్నారు.

# విదేశీ విద్యా నిధికి దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం / నస్పూర్ :** విదేశీ విద్యాలయాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే షెడ్యూల్డ్ కులాల విద్యార్థుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. 2025, 26 సంవత్సరానికి గాను అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం కింద అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. యుఎస్ఏ, యుకె, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మనీ, జపాన్, సౌత్ కొరియా, న్యూజిలాండ్ విశ్వవిద్యాలయాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్, ప్రొఫెషనల్ కోర్సులలో ప్రవేశం పొందిన విద్యార్థులు ఈ పథకానికి అర్హులు. అర్హత కలిగిన విద్యార్థులకు రూ.20 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తారని తెలిపారు. నవంబరు 19వ తేదీ లోగా www.telangana. epass. cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పథకానికి దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు జిల్లాకు చెందిన షెడ్యూల్డ్ కులాల వారై ఉండాలని, కుటుంబ వార్షిక ఆదాయం రూ.5 లక్షలకు మించరాదు. పిజి కోర్సులకు దరఖాస్తు చేసుకునేవారు గ్రాడ్యుయేషన్‌లో 60 శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించి ఉండాలని, టిఒఈఎఫ్ఎల్, ఐఇఎల్‌టిఎస్, జిఆర్ఇ, జిఎంఎటి వంటి పరీక్షలలో ఉత్తీర్ణత సాధించడం, పాస్‌పోర్ట్, వీసా కలిగి ఉండటం తప్పనిసరి అని, ఒక కుటుంబం నుండి ఒకరు మాత్రమే ఈ పథకానికి అర్హులని ఆసక్తి,




అర్హత గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఇంటికి నిప్పు అంటించిన కేసులో నలుగురికి రిమాండ్

**ప్రజాపక్షం / నెన్నెల/ బెల్లంపల్లి :** నెన్నెల మండలంలోని ఆవడం గ్రామంలో నెల రోజుల క్రితం ఒక ఇంటిపై దాడి చేసి, నిప్పు పెట్టి కాల్చివేసిన కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేసి, 14 రోజుల జ్యుడీషియల్ రిమాండుకు తరలించినట్లు నెన్నెల ఎస్ఐ ప్రసాద్ తెలిపారు. బుధవారం నింధితుల వివరాలకు మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గంగారం గ్రామానికి చెందిన దుర్కి అనిల్ అనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడగా, అతని మృతికి ఆవడం గ్రామానికి చెందిన మూడేపల్లి అలియాస్ మంగలి తిరుపతి కారణమని ఆరోపిస్తూ గంగారం, ఆవడం, చిత్తాపూర్ గ్రామాలకు చెందిన సుమారు 30 మంది యువకులు తిరుపతి ఇంటిపై దాడి చేశారని, దాడిని అడ్డుకునేందుకు వెళ్ళిన పోలీస్ అధికారులను, సిబ్బందిని అడ్డుకొని శాంతిభద్రతలకు భంగం కలిగిస్తూ విధులు నిర్వహిస్తున్న పోలీసులతో ఘర్షణకు దిగి ఇంటిని ధ్వంసం చేసి, నిప్పు పెట్టారని తెలిపారు. తిరుపతి భార్య మూడేపల్లి శోభారాణి ఫిర్యాదు మేరకు 30 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా నలుగురు నిందితులు నరిగె మల్లేష్ (గంగారం), నరిగె రాజ్ కుమార్ (గంగారం), సౌద సందీప్ కుమార్ (గంగారం), గంధం సాయి సుష్మంత్ (చిత్తాపూర్) లను అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరుపర్చగా న్యాయస్థానం ఆసిఫాబాద్ జైలుకు 14 రోజుల జుడీషియల్ రిమాండ్ చేసిందని వెల్లడించారు. మిగిలిన నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని అన్నారు.



## ఇజ్రాయెల్‌లో మచ్చర్ల వాసుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాపక్షం/ఆర్మూర్:** ఇజ్రాయేల్‌కు బతుకుదెరువు కోసం వెళ్లిన ఆలూర్ మండలంలోని మచ్చర్ల గ్రామ యువకులు స్నేహితుల ఆత్మీయ సమ్మేళనం జరుపుకోవటం జరిగింది. లాగ అందరూ కలిసి ఒకచోట చేరి టవలాలు వేసుకుని ఇజ్రాయేలులో తమ ఐక్యతను చాటారు. ఒకరి కోసం ఒకరం కష్టసుఖాల్లో నిలబడుదామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పస్క సుధాకర్, ఊషన్న, భూమారెడ్డి, విజయ్, మహిపాల్, డేవిడ్, రాజు, భూమేష్, పాల్గొన్నారు.

## ఎడపల్లి మండలంలో మొదలైన వరి పంట కోతలు



**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఖరీఫ్‌లో సాగు చేసిన వరి పంట కోతలను రైతులు బుధవారం ప్రారంభించారు. ఎడపల్లి మండలంలో సుమారు 12వేల ఎకరాల్లో వరి పంట సాగు చేయగా చెరువు కింద, బోరు బావులు వంటి నీటి వనరులు ఉన్నచోట పంట చేతికి వచ్చింది. జూన్ నెలలో నాట్లు వేసిన వరి పైరు ప్రస్తుతం కోత దశకు రావడంతో కోతలు ప్రారంభమయ్యాయి. ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామానికి చెందిన రైతు కంటె వెంకటేశ్వర్ రావు తమ 8ఎకరాల భూముల్లో సాగు చేసిన వరి పంట కోతకు రావడంతో మండలంలోనే మొదటగా కోత మిషన్‌తో పంట నూర్పిడి చేశారు. వర్షాల కారణంగా ప్రస్తుతం పచ్చి ధాన్యానికి ధర లేదని, భారీగా వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయన్న నేపథ్యంలో దళారులు, వ్యాపారాస్తులు ధరను తగ్గించి కొనుగోలు చేస్తారని, ఇది రైతులకు తీవ్ర నష్టాన్ని కలుగచేస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## కందకుర్తిలో అంతర్రాష్ట బ్రిడ్జిపై నుంచి ప్రవహిస్తున్న గోదావరి



**ప్రజాపక్షం/ఎడపల్లి:** గోదావరి ఎగువ భాగంలో భారీ వర్షాలు కురుస్తుండటంతో వరద ప్రవాహం పెరుగుతోంది. గోదావరి నదిలో నీటి మట్టం పెరుగుతూ ఉండటంతో రెంజల్ మండలంలోని కందకుర్తి వద్ద గల అంతరాష్ట్ర వంతెన పై నుంచి గోదావరి నది ప్రవహిస్తుంది. దీంతో బ్రిడ్జిపై రాకపోకలు బంద్ అయ్యాయి. వరద నీరు చేరడంతో పంట పొలాలు పూర్తిగా మునిగిపోయాయి. గోదావరిలో వరద ఉధృతి మరింత పెరిగే అవకాశముందని ప్రజలు, రైతులు, పశువుల కాపర్లు అప్రమత్తంగా ఉండాలని అటువైపుగా వెళ్లొద్దని, చేపల వేటకు సైతం వెళ్లొదని రెవెన్యూ, పోలీస్ అధికారులు హెచ్చరిస్తున్నారు. గోదావరి బ్రిడ్జిపై నుంచి ప్రవహిస్తుండటంతో ఆ దృశ్యాలను చూసేందుకు జనాలు అక్కడికి చేరుకుంటున్నారు. ప్రయాణికులు, జనాలు అటువైపుగా వెళ్లకుండా రెంజల్ పోలీసులు చెక్‌పోస్టు వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు.

## అన్నపూర్ణ దేవిగా దుర్గమ్మ దర్శనం

**ప్రజాపక్షం / కాసిపేట :** మంచిర్యాల జిల్లా కాసిపేటలో జరుగుతున్న నవరాత్రి ఉత్సవాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. మూడవ రోజు బుధవారం దుర్గామాత అన్నపూర్ణ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. బంగారు రంగు చీర, పుష్పాలతో అమ్మవారిని అద్భుతంగా అలంకరించారు. సిద్ధం తిరుపతి దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# ఒసి విస్తరణ పనులు నిలిపివేయాలి

## ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకున్న సారంగపల్లి వాసులు



ప్రజాపక్షం / మందమర్రి : సింగరేణి సంస్థ చేపట్ట నున్న ఆర్‌కె ఒసిపి 2 విస్తరణ పనులకు వ్యతిరేకంగా మందమర్రి మండలంలోని సారంగపల్లి గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. ప్రాజెక్టు విస్తరణ కోసం నిర్వ హించిన ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకున్నారు. బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సింగ రేణి అధికారులు, తహసిల్దార్ ప్రజాభిప్రాయ సేకర ణకు వచ్చారు. ఓపెన్ కాస్ట్ గనుల వల్ల తమ గ్రామంలో భూగర్భ జలాలు అడుగంటిపోతాయని, వాతావరణ, శబ్ద కాలుష్యం పెరుగుతుందని గ్రామ స్తులు ఆందోళన వ్యక్తం చేశారు. పేలుళ్ల కారణంగా ఇళ్లు దెబ్బతింటాయని, గ్రామానికి నష్టం జరుగుతుం దని పేర్కొంటూ అధికారులను నిలదీశారు. రైతుల భూములు లేకపోయినప్పటికీ గ్రామానికి ముప్పు ఉన్నందున ఒసి పనులను నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు విస్తరణ పనుల్లో భాగంగా ప్రజ లకు చెందిన పట్టా భూములు లేవని, అనుమతి ఇవ్వాలని అధికారులు కోరారు. అధికారులు ఎంత నచ్చచెప్పినా గ్రామస్తులు వినకుండా ఒసి వద్దని భీష్మించుకున్నారు. ఉపరితల గనులతో ఎంతో నష్టం జరుగుతుందని, అధికారులు ఒసి ప్రాజెక్టు పనులు నిలిపివేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్ర మంలో బచ్చలి ప్రవీణ్ కుమార్, ఎండి. ఫీరోజ్, అసం పల్లి శివకుమార్, బచ్చలి రాములు, రామగిరి కుమా రస్వామి, పెద్దపెల్లి రాయరాం, అనిల్ కుమార్, ఎం.డి. అఫ్రోజ్, చిరుత గోపి, ఆవుల రమేష్, బండి ప్రసాద్, అరికిళ్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి విద్యా కోర్సులతో ప్రయోజనం



ప్రజాపక్షం / దండేపల్లి : వృత్తి విద్యా కోర్సులతో విద్యార్థులకు ఎంతో ప్రయోజనమని దండేపల్లి మండలం లింగాపూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రామగిరి రమేష్ అన్నారు. మోడల్ స్కూల్లో హెల్త్‌కేర్ విభాగంలో విద్యార్థులు దసరా సెలవులలో ఇంటర్న్‌షిప్ పూర్తి చేశా రని తెలిపారు. బుధవారం వొకేషనల్ ట్రైనర్ వసంత పర్యవేక్షణలో విద్యార్థులు లక్సెట్టిపేటలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పది రోజుల పాటు ఇంటర్న్‌షిప్ శిక్షణ పూర్తి చేశారు. వృత్తి విద్యలో భాగంగా ఇలాంటి శిక్షణలు విద్యార్థులకు నైపుణ్యాలను పెంపొందించడంలో సహాయప డతాయని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆగని ఇసుక అక్రమ రవాణా..!



ప్రజాపక్షం/చెన్నూరు : కోటపల్లి మండలం కొల్లూరు గ్రామానికి చెందిన అధికార పార్టీ నేత అధికారుల అండదండలతో రాత్రివేళ అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీని మంగ ళవారం రోజున కోటపల్లి పోలీసులు పట్టుకు న్నారు. అక్రమార్కులకు కొమ్ము కాస్తుండగా, నియోజకవర్గంలో అక్రమ ఇసుక దందాకు అడ్డు లేకుండా పోతుందని, దానిని ఆసరాగా తీసుకొని అధికార పార్టీ నేత గత కొద్ది రోజు లుగా రాత్రివేళ అక్రమంగా లారీల్లో ఇసుక తరలిస్తూ సొమ్ము చేసుకుంటుండడాన్ని గమ నించిన కోటపల్లి పోలీసులు మంగళవారం రోజున రాత్రి మాటువేసి అక్రమంగా తరలి స్తున్న ఇసుక లారీని పట్టుకొని కోటపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించి విచారించగా, కొల్లూరు మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి సంబం ధించిన లారీగా గుర్తించి కేసు నమోదు చేసి నట్లు పోలీసులు పేర్కొన్నారు.

## మున్నూరుకాపు సంఘం కొత్త కమిటీలు ఎన్నిక

ప్రజాపక్షం / ఆసిఫాబాద్ : మున్నూరు కాపు సంఘం మండల యూత్ కమిటీ, జిల్లా హడక్ కమిటీలను బుధవారం జిల్లా కేంద్రం లోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. మండల యూత్ అధ్యక్షుడిగా గజ్జల వినోద్, ప్రధాన కార్యద ర్శిగా ఏపూరి శ్యాంసుందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా హడక్ కమిటీని ఎన్ను కున్నారు. భాస్కర్, బెజ్జూర్ నుండి కిష్టయ్య, పెంచికల్పేట నుండి సాయి, తిర్యాణి నుండి సంపత్, శంకర్, దహేగాం నుండి సత్యనారా యణ, సతీష్ కుమార్, కాగజ్‌నగర్ నుండి గజ్జి రామయ్య, రాజయ్య, రాజశేఖర్, కిరణ్ కుమార్, శంకరమ్మలను సభ్యులుగా ఎన్ను కున్నారు. ఈ కమిటీ ఆధ్వర్యంలో త్వరలోనే తాలూకా, జిల్లా కమిటీలను ఎన్నుకుంటారని సంఘం నాయకులు తెలిపారు.

## కాగజ్‌నగర్ అభివృద్ధికి రైల్వే అండర్‌బ్రిడ్జి కీలకం

ప్రజాపక్షం / కాగజ్‌నగర్ : కాగజ్‌నగర్ పట్టణంలోని కాపువాడ, సంజీవయ్య కాలనీ మధ్య మంజూరైన రైల్వే అండర్‌బ్రిడ్జి నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని పట్టణ తాజా మాజీ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. బుధ వారం ఈ మేరకు సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, మున్సిపల్ కమి షనర్ రాజేందర్‌లకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు పిర్సింగుల జయచందర్, గోడిశెల ఎల్లేష్ మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే పట్టణంలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, ముఖ్యంగా విద్యార్థులు, రోగులు, రైల్వే స్టేషన్‌కు వెళ్లే వా రికి, అలాగే శ్మశానవాటిక, కబ్రస్థాన్‌లకు వెళ్లే వారికి ఇది ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. అయితే, కొందరు వ్యక్తులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఈ నిర్మాణాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని అధికారులు వెంటనే చొరవ తీసుకుని పనులు ప్రారంభించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.



## మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ షేక్ రౌఫ్ అరెస్ట్




ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : మహారాష్ట్రలోని ధర్మబాద్ కేంద్రంగా ఎన్నో అక్రమాలకు పాల్పడుతున్న మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ షేక్ రౌఫ్ అలియాస్ షేక్ రౌఫ్ రహీంను నిర్మల్ పోలీసులు అరెస్టు చేశారు.ఇసుక అక్రమ రవాణా,రేషన్ బియ్యం దందా,కిడ్నాప్,దాడులు వంటి పలు నేరాల్లో నిందితుడైన ఇతను నిర్మల్‌తో పాటు చుట్టుపక్కల ఐదు,ఆరు జిల్లాల్లో తన అక్రమ వ్యాపారాలను నిర్వహిస్తున్నాడు.

**అసలు ఏమి జరిగింది..?**

నిర్మల్ కు చెందిన షేక్ తాహెర్ బియ్యం వ్యాపారంలో షేక్ రౌఫ్‌కు రూ.4 లక్షలు బాకీ పడ్డాడు.ఈ డబ్బుల వసూలు కోసం షేక్ రౌఫ్,అతని భాగస్వామి రాహీజ్‌లు ఇబ్రహీం బిల్డర్ అనే వ్యక్తితో రూ.1.50 లక్షలకు సుపారి ఒప్పందం కుదుర్చుకున్నారు.ఈ ఒప్పందంలో భాగంగా,ఐదుగురితో కలిసి వచ్చి 020725 న షేక్ తాహెర్ బంధువును కిడ్నాప్ చేశారు.ఈ కేసులో పోలీసులు ఇప్పటికే ఇబ్రహీం బిల్డర్‌ను అరెస్టు చేసి జైలుకు పంపారు.ఇప్పుడు,ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రధాన నిందితుడు షేక్ రౌఫ్‌ను నాందేడ్‌లో పట్టుకొని నిర్మల టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించి రిమాండ్ కు పంపించారు.

**పేరు.షేక్ రౌఫ్ అలియాస్ షేక్ రౌఫ్ రహీం..**

షేక్ రహీం (36) సిద్ధార్థనగర్,నాందేడ్ జిల్లా,మహారాష్ట్ర షేక్ రౌఫ్ కేవలం కిడ్నాప్ కేసులో మాత్రమే కాదు,ఇసుక అక్రమ రవాణా,రేషన్ బియ్యాన్ని పాలిష్ చేసి ఎక్కువ ధరకు అమ్ముతూ ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగిస్తు న్నాడు.ఈ అక్రమ రవాణా కోసం పెద్ద లారీలను ఉపయో గిస్తుంటాడు గతంలో బైంసాలో ఒక 12 టైర్ల లారీని పోలీ సులు స్వాధీనం చేసుకున్నారు.ఇతనిపై బైంసా టౌన్,బాసర,నిర్మల్ టౌన్,తానూర్ పోలీస్ స్టేషన్‌లలో పలు కేసులు నమోదయ్యాయి.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల మాట్లాడుతూ,బియ్యం దందా,అక్రమ రవాణా,దాడులు వంటి క్రిమినల చర్యలకు పాల్పడే వారిని నిర్మల్ పోలీసులు కఠినంగా ఎదుర్కొంటా రని హెచ్చరించారు.జిల్లాలో అక్రమ వ్యాపారాలు,రౌడీ షీట్లు లేదా క్రిమినల్ గ్యాంగ్‌లకు స్థలం లేదని స్పష్టం చేశారు.అక్రమాల గురించి సమాచారం ఇస్తే ప్రజల గోప్య తను కాపాడుతూ వెంటనే చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.చట్టాన్ని గౌరవించి,శాంతిభద్రతలకు సహకరిం చాలని ప్రజలను కోరారు.

## ఆర్‌టిసి ఉద్యోగాల్లో 30శాతం రిజర్వేషన్ ఇవ్వాలి

ప్రజాపక్షం / రెబ్బెన : ఆర్‌టిసిలో ఇటీవల విడుదలైన ఉద్యోగాల నియామకాల్లో ప్రైవేటు హైర్ బస్, ఔట్‌సోర్సింగ్ డ్రైవర్లకు 30 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు టి. దివాకర్ డిమాండ్ చేశారు. బుధవారం ఈ మేరకు ఎఐటియుసి ఆధ్వర్యంలో డిపో మేనేజర్ రాజశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దివాకర్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న ప్రైవేటు బస్సు డ్రైవర్లు, ఔట్‌సో ర్సింగ్ సిబ్బంది ఆర్‌టిసి అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని అన్నారు. ఇతర ప్రభుత్వ శాఖల నియామకాల్లో మాదిరిగానే ఆర్‌టి సిలో కూడా వీరికి 30 శాతం వెయిటేజీ మార్కులు ఇచ్చి, మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ డిమాండ్‌ను ప్రభుత్వం నెరవే ర్చని పక్షంలో ఎఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఉపేందర్, ప్రైవేటు హైడ్ బస్ డ్రైవర్స్ యూనియన్ (ఎఐ టియుసి) డిపో అధ్యక్షుడు మాధుసూధన్, ఉపాధ్యక్షుడు భాస్కర్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## నివాసం ఉండకపోతే ఇండ్ల పట్టాలు రద్దు చేస్తాం

### తహశీల్దారు సతీష్ కుమార్

ప్రజాపక్షం / మందమర్రి : పేదలకు గౌరవప్రదమైన జీవనం కల్పించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల పథకాన్ని లబ్ధిదారులు నిర్లక్ష్యం చేస్తున్నారని మంద మర్రి తహశీల్దారు సతీష్ కుమార్ అన్నారు. మందమర్రి మున్సిపాలిటీ పరిధిలో 243 మంది అర్హులకు కేటాయించిన ఇండ్లలో చాలా మంది నివాసం ఉండటం లేదని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఉద్దేశం పేదల గృహ సమస్యను పరిష్కరించడమేనని, అయితే అర్హులైన లబ్ధిదారులు ఇండ్లను ఉపయోగించుకోకపోవడం వల్ల పథకం లక్ష్యం దెబ్బతింటుందని అధికారులు ఆందోళన చెందుతున్నారు. కేటాయించిన ఇండ్లలో వారం రోజుల్లోగా నివాసం ఉండకపోతే వారి పట్టా సర్టిఫికెట్లు రద్దు చేస్తామని తహశీల్దారు హెచ్చరించారు. నిజంగా అవసరమున్న, గృహం లేని పేద కుటుంబాలకు ఆ ఇండ్లను కేటాయిస్తామని తహసీల్దార్ స్పష్టం చేశారు.



# నిర్మల్‌లో వ్యభిచార గృహంపై పోలీసుల దాడి



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** నిర్మల్ పట్టణంలోని ఇందిరా నగర్ ప్రాంతంలో వ్యభిచార గృహంపై పోలీసులు ఆకస్మిక దాడి చేసి ముగ్గురిని అరెస్టు చేశారు.వారి నుండి రెండు మొబైల్ ఫోన్లు,మద్యం సీసాలు,కండోమ్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు.జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఆదేశాల మేరకు పోలీసులు ఈ దాడిని పక్కా ప్రణాళికతో నిర్వహించారు.గత కొన్ని నెలలుగా ఒక ఇంటిని కేంద్రంగా చేసుకొని వ్యభిచార గృహాన్ని నడుపుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు ఈ చర్యలు చేపట్టారు.ఈ దాడుల్లో వ్యభిచారాన్ని నిర్వహిస్తున్న నాఫీస్ బేగం,బిల్కిస్ చాంద్‌తో పాటు,ఒక విటుడు మహమ్మద్ ఇర్షాద్‌ను అదుపులోకి తీసుకున్నారు.పోలీసుల విచారణలో ఒక మహిళ డబ్బు ఆశ చూపించి అమాయక మహిళలను ఈ వ్యభిచార రంగంలోకి దింపుతున్నాట్లు తెలిందిి.ఈ అసాంఘిక కర్యాకలాపాలలో చాలామంది ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.అరెస్ట్ అయిన వారిపై పిటా చట్టం కింద కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని,చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలు తమ పరిసరాల్లో ఇలాంటి కార్యకలాపాలు గమనిస్తే వెంటనే 100 నంబర్‌కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.పోలీసులు,ప్రజలు కలిసి పనిచేస్తేనే ఇటువంటి చెడు అలవాట్లు సమాజం నుండి నిర్మూలించబడతాయని ఆమె అన్నారు.

# భవిష్యత్తులో వరదలు రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ పట్టణంలో భవిష్యత్తులో వరదలు రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో లేక్ ప్రొటెక్షన్ పై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఇటీవల భారీ వర్షాల కారణంగా పలు కాలనీల్లో వరదలు సంభవించి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన విషయాన్ని ప్రస్తావించారు.ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని,ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు.వరదల నియంత్రణలో సర్వే,రెవెన్యూ,మున్సిపల్,నీటిపారుదల శాఖలు సంయుక్తంగా సమన్వయంతో ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.పట్టణంలో వరదలు సంభవించడానికి గల ప్రధాన కారణాలను గుర్తించి,వాటి నివారణలకు శాశ్వత పరిష్కారాలు చూపాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ క్రమంలో పట్టణంలోని లో తట్టు ప్రాంతాలు,కాల్వలు,చెరువులు,నదీ వాగుల ప్రవాహ మర్గాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.అలాగే అవసరమైతే మాస్టర్ ప్లాన్ ఆధారంగా సవరణలు చేసి,శాశ్వత రీతిలో వరద నియంత్రణ,చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ) కిషోర్‌కుమార్,ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఆర్.సుదర్శన్,మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్,తహసిల్దార్లు రాజు,సంతోష్,అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కుల వివక్షతకు,కుల నిర్మూలనకు వ్యతిరేకంగా పోరాడుదాం

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** మాత్మ జ్యోతి రావు పూలే కుల వ్యవస్థకు వ్యతిరేకంగానూ దాని నిర్మూలన లక్ష్మంగాను 1873 సెప్టెంబర్ 24న సత్యశోధ సంస్థను ఏర్పరిచి కుల రాక్షసి వ్యతిరేకంగా పోరాడరని అన్నారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్,పార్టీ కుల నిర్మూలన లక్ష్యంగా సెప్టెంబర్ 24 నుండి సెప్టెంబర్ 30 వరకు కుల నిర్మూలన,ఆచరణాత్మ కార్యక్రమాన్ని చేపట్టింది.అందులో భాగంగానే జిల్లా కేంద్రంలో బుధవారం రోజున భగత్ సింగ్ భవన్‌లో సమావేశాలు జరిపారు.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైవ్ నిర్మల్ జిల్లా కార్యదర్శి కె.రాజన్న మాట్లాడుతూ,మన దేశంలో కుల వ్యవస్థ సామాజిక ప్రజాస్వామ్యానికి ప్రత్యక్షంగా వ్యతిరేకంగానూ ఆటంకంగానూ ఉన్నది.అదే విధంగా ఇది రాజకీయ ప్రజాస్వామ్యానికి కూడా పరోక్షంగా వ్యతిరేకంగానూ ఆటంకంగానూ ఉన్నది.ఈ కుల వ్యవస్థ మన దేవానికి ప్రత్యేకమైనది ప్రపంచంలో ఏ దేశంలోనూ ఇలాంటి వ్యవస్థలు లేవు.మనదేశంలో వర్ణవ్యవస్థలో కానీ దాని వారసురాలిగా ఉన్న కుల వ్యవస్థలో కానీ పాత వర్గ దోపిడి వ్యవస్థలు మారి కొత్త దోపిడి వ్యవస్థలు మారి కొత్త దోపిడి వ్యవస్థలు ఏర్పడుతున్నప్పటికీ బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్ర అతిసూద్ర దళిత కులాలు గానే చూడబడుతున్నాయి.దీనికి కారణం ఏమిటి. దేశం అభివృద్ధిలో దూసుకుపోతుందని టెకాన్లనీ అభివృద్ధి చెందుతున్నప్పటికీ ఇంకా నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ రోజు రూపం మార్చుకొని ప్రబలిస్తుందని ఈ దానిని పాలకవర్గాలు విధానాలకు మార్చుకుంటున్నారని కుల రాజకీయాలను కొంతవరకు ప్రోత్సహిస్తున్నారని అన్నారు. కూలాలకు మతాలకు అణిచివేతకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటాలు నిర్వహిఇంచాలని అప్పుడే కుల వ్యవస్థ అంతం కావడానికి జ్యోతిబా పూలే సావిత్రిబాయి నిజమవుతాయని వారన్నారు.ఈ రాజేందర్ ముత్యం రాజమణి లక్ష్మి రవి పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారుల కోసం సరికొత్త టీజీఎన్‌పీ డీసీఎల్ యాప్



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు టీజీఎన్‌పీడీసీఎల్ (తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్) కొత్త మొబైల్ యాప్‌ను రూపొందించింది.ఇందులో 20 ముఖ్యమైన ఫీచర్లు ఉన్నాయని నిర్మల్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ సాలియా నాయక్ తెలిపారు.వినియోగదారులు తమ ఆండ్రాయిడ్ ఫోనోలో గూగుల్ ప్లే స్టోర్ నుంచి ''టిజిఎన్‌పిడిసిఎల్''అని టైప్ చేసి ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఆయన సూచించారు.ఫిర్యాదు స్థితిని తెలుసుకోవడం,అవసరమైతే మళ్లీ ఫిర్యాదు చేయడం వంటి సౌకర్యాలు కూడా ఇందులో ఉన్నాయి.ఈ యాప్ ఉపయోగపడుతుంది.వినియోగదారులు తమ బిల్లుల చరిత్రను చూసుకోవడంతో పాటు,ఏ నెలలో విద్యుత్ వినియోగం ఎంత పెరిగిందో పోల్చుకొని పొదుపు చేసుకోవచ్చు కొత్త విద్యుత్ కనెక్షన్ కోసం అవసరమైన పత్రాలు,ఫీజుల వివరాలు కూడా ఇందులో లభిస్తాయి.వినియోగదారులు తమ ఆధార్,మొబైల్ నెంబర్లను లింక్ చేసుకుంటే బిల్లుల సమాచారం ఎప్పటికప్పుడు ఫోన్‌కు వస్తుంది.భద్రతా సూచనలు,విద్యుత్‌ను ఎలా పొదుపు చేసుకోవాలో చిట్కాలు,విద్యుత్ ఛార్జీల వివరాలు,డొమెస్టిక్ బిల్ కాలిక్యులేటర్ వంటి ఎన్నో ఫీచర్లు ఉన్నాయి.ఏవైనా సందేహాలు లేదా సమస్యలు ఉంటే 24/7 పనిచేసే టోల్ ఫ్రీ నెంబర్లు 18004250028,1912కు కాల్ చేయవచ్చని ఎస్ఈ తెలిపారు.

## వ్యవసాయ మార్కెట్ కార్మికుల రాష్ట్ర మహాసభలు కరపత్రం విడుదల

### ఎఐటియూసి పిలుపు

**ప్రజాపక్షం/నిర్మల్/సారంగాపూర్ :** ఈ నెల 27న జరగనున్న తెలంగాణ వ్యవసాయ మార్కెట్ హమాలీ,దాడువాయి,చాట,స్వీపర్ల రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ఎస్.విలాస్ పిలుపునిచ్చారు.సారంగాపూర్,నిర్మల్ వ్యవసాయ మార్కెట్లలో కరపత్రాలు విడుదల చేస్తూ ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.ఈ సందర్భంగా కామ్రేడ్ విలాస్ మాట్లాడుతూ,వ్యవసాయ మార్కెట్లలో కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు.రాష్ట్ర మహాసభలలో ఈ సమస్యలపై చర్చించి.భవిష్యత్ పోరాట కార్యక్రమాన్ని రూపొందిస్తామని ఆయన తెలిపారు.ఈ మహాసభలో ప్రధానంగా వ్యవసాయ మార్కెట్లను పెంచి,క్రయవిక్రయాలు మార్కెట్లలోనే జరిగేలా చూడాలని,కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేయనున్నట్లు పేర్కొన్నారు.అలాగే,రైతు,కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దుచేయాలని,కార్మికులకు నష్ట పరిహారాన్ని రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేయనున్నారు.వీటితో పాటు ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యం,పెన్షన్,ప్రమాద బీమా,ఆరోగ్య బీమా వంటి సౌకర్యాలు కల్పించాలని,లైసెన్స్ రెనివల వయస్సును 58 నుంచి 68కి పెంచాలని డిమాండ్ చేస్తారని తెలిపారు.ఈ మహాసభల ద్వారా ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి,తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి కృషి చేస్తామని కామ్రేడ్ విలాస్ పేర్కొన్నారు.

## రాజురాలో మెరిసిన ఆణిముత్యం



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని రాజుర గ్రామానికి చెందిన ఏరోళ్ల ముత్యం (టీచర్ ఎస్ ఏ బయాలజీ)విజయ దంపతుల మూడవ కూతురు శ్రీనిధి ఎంబీబీఎస్ సీటు కామారెడ్డి మెడికల్ కాలేజీలో సాధించింది.ఈ సీటు నా కుటుంబీకుల సహకారంతో సాధించానని ఆమె వెల్లడించారు.శ్రీనిధి ఎంబీబీఎస్ సీటు సాధించడంతో వారి కుటుంబంలో అందరూ సీట్లు పంచుకున్నారు.ఎంబిబిఎస్ సీటు సాధించిన శ్రీనిధికి కుటుంబ సభ్యులు,గ్రామస్తులు,వారి స్నేహితులు,ఇతరులు శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు.

## జన్నారం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య శిబిరం



**ప్రజాపక్షం / జన్నారం :** మహిళల ఆరోగ్యమే కుటుంబ ఆరోగ్యమని, ఆరోగ్యంపై మహిళలు అవగాహన కలిగి ఉండాలని జన్నారం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ ఉమశ్రీ అన్నారు. బుధవారం స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో ఆమె మాట్లాడారు. వైద్య శిబిరంలో స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ శ్రావ్య, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ప్రీతి పాల్గొని మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన మహిళలు, చిన్నపిల్లలకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు డాక్టర్ లక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పిలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## సివిల్ సప్లై హమాలీలకు యూనిఫాం, బోనస్ ఇవ్వాలి : ఏఐటీయూసీ డిమాండ్

**ప్రజాపక్షం/నిర్మల్ :** తెలంగాణ సివిల్ సప్లై హమలీ యూనియన్ నిర్మల్‌జిల్లా తరుపున జిల్లా మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ఎస్.విలాస్ మాట్లాడుతూ,ఒప్పందం ప్రకారం కార్మికులకు పలు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.హమాలీలకు రెండు జతల యూనిఫాం,కుట్టుకూలి కింద 1600/ ఇవ్వాలని,స్వీపర్లకు కుట్టు కూలి కింది 200/ ఇవ్వాలని ఆయన కోరారు. అలాగే,హమాలీలకు,సిబ్బందికి బోనస్,స్వీట్ డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు.దహన సంస్కారాల కోసం 30,000/ ఇవ్వాలని,ఒప్పందం ప్రకారం 1000/ కలిపి చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.వీటితో పాటు అంగీకరించిన ప్రకారం మహిళలకు,పురుషులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నిర్మల్ జిల్లా కార్యదర్శి రాథోడ్ పుండలిక్,సీనియర్ నాయకుడు బలరాం పాల్గొన్నారు.కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారు కోరారు.

## అల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు..

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** నిర్మల్ పట్టణంలోని అల్ఫోర్స్ గర్ల్ జూనియర్ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన సదుస్సు జరిగింది.నిర్మల్ వన్ టౌన్ ఎస్ఐ ఎస్.శ్రావణి ఈ సదస్సులో పాల్గొని విద్యార్థులు,అధ్యాపకులు,ప్రిన్సిపల్‌కు సైబర్ నేరాల గురించి వివరించారు.ఈ సందర్భంగా ఎస్ఐ శ్రావణి మాట్లాడుతూ,డిజిటల్ యుగంలో సైబర్ నేరాల ప్రమాదాలు పెరిగిపోయాయని,వాటి నుంచి సురక్షితంగా ఎలా ఉండాల్లో తెలుసుకోవడం అత్యంత ముఖ్యమని,అన్నారు.ఆన్‌లైన్ మోసాలైన ఫిషింగ్,హ్యాకింగ్‌వంటి నేరాల గురించి విద్యార్థులకు స్పష్టమైన మార్గదర్శనం ఇచ్చారు.అపరిచితుల నుంచి వచ్చే లింకులను క్లిక్ చేయవద్దని,వ్యక్తిగత సమాచారాన్ని ఆన్‌లైన్‌లో పంచుకోవద్దని సూచించారు.విద్యార్థుల భద్రత కోసం నిర్వహించిన ఈ అవగాహన సదస్సును కళాశాల యాజమాన్యం అభినందించింది.

## సేవా దృక్పదాలు ఏర్పడడానికి ఎన్ఎస్ఎస్ అవసరం

**ప్రజాపక్షం/నేరడిగొండ :** ప్రభుత్వ జూనియర్ కళాశాల నేరడిగొండ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ సేవాపత్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ నాగవరావ్ మాట్లాడుతూ విద్యార్థి విద్యార్థులకు జాతీయత భావాలు సేవా దృక్పదాలు ఏర్పడడానికి భవిష్యత్తులో విద్యార్థి యొక్క క్రమశిక్షణ వంటి సామాజిక కార్యక్రమాలు నిర్వహించడానికి జీవితంలో ఎన్ఎస్ఎస్ లో నేర్చుకున్న శిక్షణ ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.